606 నామినేషన్ల తిరస్కరణ

- పరిశీలన అనంతరం 2,898 ఆమోదం
- అధికంగా గజ్వేల్‌లో 114 నామినేషన్లు
- ఉపసంహరణకు నేడు చివరి గడువు
- కాంగ్రెస్‌ను వెన్నాడుతున్న రెబల్స్

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): స్క్రూటినీ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను తిరస్కరించినట్టు ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 119 నియోజకవర్గాల నుంచి మొత్తం 3,504 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 2,898 నామినేషన్లకు ఈసీ ఆమోదం తెలిపింది. తిరస్కరణకు గురైనవాటిలో అత్యధికంగా మేడ్చల్ నియోజకవర్గంలో 38, ఆర్మూర్‌లో 27, చెన్నూరు, జుక్కల్‌లో 24 చొప్పున ఉన్నట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి 114, మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీనగర్‌లో 57, మునుగోడులో 50 మంది పోటీ పడుతున్నారు. అత్యల్పంగా నారాయణపేట నియోజకవర్గంలో ఏడుగురు, బాల్కొండలో తొమ్మిది మంది పోటీలో ఉన్నారు. మొత్తం 27 నియోజకవర్గాల్లో 30కి పైగా నామినేషన్లు నమోదయ్యాయి.

కాంగ్రెస్‌కు రెబల్స్ భయం

కాంగ్రెస్ పార్టీని తిరుగుబాటు అభ్యర్థుల భయం వెన్నాడుతున్నది. పార్టీ టికెట్ లభించని పలువురు నాయకులు రెబల్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యంగా సూర్యాపేట, బోథ్, వైరా, ఇబ్రహీంపట్నం, ఆదిలాబాద్, వరంగల్ వెస్ట్, మిర్యాలగూడ, నర్సాపూర్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు రెబల్ అభ్యర్థుల బెడద అధికంగా ఉన్నది. వారి చేత నామినేషన్లను ఉపసంహరింపజేసేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్‌ఠాక్రే, నాయకులు విష్ణునాథ్, మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు చర్చలు సాగిస్తున్నప్పటికీ రెబల్స్ మెత్తబడలేదని తెలుస్తున్నది. దీంతో ఏమి చేయాలో పాలుపోక అధిష్ఠానం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తున్నా రెబల్స్ మెట్టుదిగకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హైరానా పడుతున్నారు. ఆయా రెబల్స్ బరిలో కొనసాగితే తమకు తీవ్ర నష్టం తప్పదని పార్టీ అధికారిక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ

మంగళవారం నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ మొదలైంది. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ గడువు ముగియనున్నట్టు అధికారులు తెలిపారు. అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల కమిషన్ నియోజకవర్గాలవారీగా అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తుంది. గుర్తుల కేటాయింపులో జాతీయ, ప్రాంతీయ పార్టీలకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది. ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎలక్షన్ కమిషన్ గుర్తించిన జాబితాలోని గుర్తులను కేటాయిస్తుంది. ఒకవేళ ఒకే గుర్తు కోసం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీపడితే డ్రా తీస్తారు. గుర్తుల కేటాయింపు పూర్తయిన అనంతరం నమూనా బ్యాలెట్‌ను నియోజకవర్గాలవారీగా ఎన్నికల కమిషన్ విడుదల చేయనున్నది. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమంలో పొందుపరుస్తారు.

మంత్రి మల్లారెడ్డి నామినేషన్ ఆమోదం

- ఈసీఐ మార్గదర్శకాల మేరకే నిర్ణయం
- మేడ్చల్ రిటర్నింగ్ అధికారి: రాజేశ్


మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థిగా మంత్రి చామకూర మల్లారెడ్డి నామినేషన్‌ను ఈసీఐ మార్గదర్శకాల ప్రకారమే ఆమోదించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్‌కుమార్ తెలిపారు. నామినేషన్ల తర్వాత మల్లారెడ్డి విద్యార్హతలపై దాఖలైన కౌంటర్ అఫిడవిట్‌పై మంగళవారం ఆయన వివరణ ఇచ్చారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ మేడ్చల్ నియోజకవర్గ సాధారణ పరిశీలకుడి సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. రిటర్నింగ్ అధికారి మాన్యువల్‌లోని పారా 6.10.1(ఐవీ) ప్రకారం నిర్దేశించిన అఫిడవిట్‌ను పూర్తిగా నింపిన కారణంగా నామినేషన్‌ను తిరస్కరించకూడదని పేర్కొన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్స్ మాన్యువల్‌లోని మంత్రి సీహెచ్ మల్లారెడ్డి దాఖలు చేసిన నామినేషన్లు, అఫిడవిట్లను ఈఎస్ఐ ఆదేశాల మేరకు ఆర్వో నోటీస్ బోర్డులో పెట్టినట్టు, ఈఎస్ఐ వైబ్‌సైట్‌లో కూడా నమోదు చేసినట్టు వెల్లడించారు. 8వ తేదీన 2 సెట్లు, 9న రెండు సెట్ల నామినేషన్లతోపాటు అఫిడవిట్లు దాఖలు చేసినట్టు వివరించారు. అన్ని పరిశీలనలు పూర్తయిన తర్వాతే ఈఎస్ఐ మార్గదర్శకాల ప్రకారం అమోదించినట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

571 కోట్ల సొత్తు సీజ్

ఇప్పటివరకు దొరికిన మొత్తం ఇది

హైదరాబాద్/సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా అక్టోబర్ 9వ తేదీ నుంచి మంగళవారం (నవంబర్ 14వ తేదీ) ఉదయం 9 గంటల వరకు రూ.198.30 కోట్ల నగదు సహా మొత్తం రూ.571.80 కోట్ల విలువైన సొత్తును సీజ్ చేసినట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 9 నుంచి మంగళవారం ఉదయం 9 గంటల వరకు 2.55 కోట్ల నగదు సహా రూ.12.88 కోట్ల విలువైన సొత్తును సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్టీ, పోలీస్, ఎక్సైజ్, ఎస్ఎస్టీ అధికారులు ఏర్పాటుచేసిన 18 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల వద్ద మంగళవారం వరకు రూ.53.18 కోట్ల నగదు, బంగారం తదితర సామగ్రిని సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు.

అక్టోబర్ 9 నుంచి మంగళ వారం వరకు సీజ్ చేసిన నగదు, సొత్తు

- నగదు - రూ.198,30,76,554
- మద్యం- రూ.85,75,85,479
- మత్తు పదార్థాలు - రూ.32,43,03,209
- బంగారం, వెండి ఆభరణాలు - రూ.178,81,56,899
- చీరలు, కుక్కర్లు, వాహనాలు, క్రీడాసామగ్రి తదితర - 76,49,76,850
- మొత్తం- 571,80,98,991

ఈసీకి నోటీసులు

తెలంగాణ యువశక్తి పార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించక పోవడంపై వివరణ కోరిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 14, (నమస్తే తెలంగాణ): తెలంగాణ యువశక్తి పార్టీ అభ్యర్థులకు ఉమ్మడి గుర్తు కేటాయించకపోవడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఉమ్మడి గుర్తు కేటాయించేందుకు నిరాకరిస్తూ అక్టోబర్ 20న ఈసీ జారీ చేసిన ఉత్తర్వులను ఆ పార్టీ అధ్యక్షుడు బీ రామ్మోహన్‌రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారించింది. 2018 నవంబరు 9న తెలంగాణ యువశక్తి పార్టీ రిజిస్టర్ అయ్యిందని, రిజిస్టరైన పార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయినందున పార్లమెంట్ ఎన్నికల నాటికి గుర్తు కేటాయింపు అంశంపై విచారణ చేస్తామని ప్రకటించింది. ఈసీకి నోటీసులు జారీ చేసి విచారణను వాయిదా వేసింది.

గంగోత్రి ఆలయ తలుపులు మూత

ఉత్తర్‌కాశీ, నవంబర్ 14: శీతాకాలం ప్రారంభం అవుతున్న క్రమంలో ఉత్తరాఖండ్‌లోని గంగోత్రి ఆలయం మూతపడింది. గంగోత్రి ధామ్ పోర్టల్స్‌ను కూడా నిలిపివేశారు. మంగళవారం అన్నకూట్ పండుగ సందర్భంగా వేద శ్లోకాల మంత్రోచ్చారణల మధ్య ఆలయ తలుపులను ఉదయం 11.45 గంటలకు మూసివేసినట్టు గంగోత్రి ఆలయ కమిటీ కార్యదర్శి సురేశ్ సేమ్వాల్ వెల్లడించారు. శీతాకాలంలో గంగాదేవి విగ్రహం హార్సిల్ సమీపంలోని ముఖ్బాలో పూజలు అందుకోనున్నది. ఈ ఏడాది దాదాపు 9.98 లక్షల మంది భక్తులు ఆలయాన్ని సందర్శించారని అధికారులు వెల్లడించారు.

21,500 అడుగుల ఎత్తు నుంచి స్కైడైవింగ్

కాఠ్మాండూ, నవంబర్ 14: ప్రముఖ భారతీయ స్కైడైవర్, పద్మశ్రీ గ్రహీత శీతల్ మహాజన్(41) మరో ప్రపంచ రికార్డు నమోదుచేశారు. ఆకాశంలో 21,500 అడుగుల ఎత్తులో, అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్ట్ ఎదుట హెలికాప్టర్ నుంచి స్కైడైవింగ్ చేసి చరిత్ర సృష్టించారు. సోమవారం నాటి ఈ ప్రదర్శనతో, ప్రపంచంలో అత్యంత ఎత్తు నుంచి స్కైడైవింగ్ చేసిన మొదటి మహిళగా ఆమె గుర్తింపు పొందారు.

వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా ఏఐ

న్యూఢిల్లీ, నవంబర్ 14: ఏఐ (కృత్రిమ మేధ) అనే పదానికి ఇప్పుడున్న అర్థం వేరు. తన మేధస్సుతో మనిషి నిర్వర్తించే విధులకు సరికొత్త మాడల్..'ఏఐ' అంటూ కొలిన్స్ డిక్షనరీ నిర్వచించింది. 'ఏఐ' అన్న పదాన్ని 2023 వర్డ్ ఆఫ్ ఇయర్‌గా ఎంపికచేసింది. టెక్నాలజీ, డిజిటల్ కల్చర్‌ను 'ఏఐ' ప్రభావితం చేసినంతగా మరోటి చేయలేదని పేర్కొన్నది. గత ఏడాది నవంబర్‌లో 'చాట్‌జీపీటీ'ని కనుగొన్నాక, ఏఐ అన్న పదం పెద్ద ఎత్తున ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రపంచ ఆర్థిక మండలి అంచనా ప్రకారం, ఏఐ మార్కెట్ 800 శాతం పెరిగి, 1.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది.

ఆదిలాబాద్‌లో బీజేపీ నాయకుడిపై కేసు

ఎదులాపురం, నవంబర్ 14: ఆదిలాబాద్‌లో ఓ బీజేపీ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న ఫొటోను రాక్షసుడి లాగా మార్ఫింగ్ చేసి, బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ బాణం వేసి సంహరిస్తున్నట్టు చిత్రీకరించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ ఉమేందర్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పద్మావర్ రాకేశ్ తన ఫోన్‌లో జోగు రామన్న, పాయల్ శంకర్ ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. రెండు కులాలు, పార్టీల మధ్య చిచ్చుపెట్టి గొడవలు సృష్టించడానికి ప్రయత్నించాడు. స్థానికుడు వాగ్మారే ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేశ్‌పై వన్ టౌన్‌లో కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లిపై లోకాయుక్తలో కేసు

మల్కాజిగిరి, నవంబర్ 14 : మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోపాటు ఆయన భార్య వాణి, కుమారుడు రోహిత్‌రావుపై లోకాయుక్తలో కేసు నమోదైంది. ఆయన అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డాడని అడ్వకేట్ రామారావు ఇమ్మానేని గత నెల 31న ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదైంది. ఎమ్మెల్యే మైనంపల్లి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడబెట్టారని, గత ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన తన ఆస్తి విలువను కేవలం రూ.3 కోట్లుగా, మైనంపల్లి వాణి ఆస్తి విలువను రూ.50 లక్షలుగా చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ, వారి వద్ద సుమారు రూ.20 కోట్ల విలువైన పద్దెనిమిది విదేశీ కార్లతోపాటు సొంత విమానాలు, రూ.కోట్ల విలువైన అరేబియా గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, విలాసవంతమైన పలు వస్తువులు ఉన్నాయని తెలిపారు. వీటిపై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. దీంతో మంగళవారం లోకాయుక్తలో ఈ ఫిర్యాదును పరిశీలించిన జడ్జి.. మైనంపల్లితోపాటు ఆయన భార్య, కుమారుడిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

పెద్ద కొడుకు కేసీఆర్‌కే మా ఓటు!

- నాకు పిల్లలు లేరు.. కేసీఆరే నా పెద్ద కొడుకు
- పింఛన్ డబ్బులతోనే నాకు బుక్కాడుతున్నది
- యూట్యూబ్ చానల్‌తో వృద్ధురాలి కంటతడి
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో

ఓ యూట్యూబ్ చానల్‌తో మాట్లాడుతూ కంటతడి పెట్టుకుంటున్న వృద్ధురాలు

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తనకు పిల్లలు లేరని, కేసీఆరే తన పెద్ద కొడుకని, ఆయనకే ఓటేస్తానని ఓ వృద్ధురాలు చెప్పారు. తమకు పెద్దకొడుకులా నెలనెలా డబ్బులు ఇస్తున్నాడని, ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు. ఈ వీడియో ఎక్స్ (ట్విట్టర్)లో వైరల్‌గా మారడంతో మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ సన్నివేశం హృదయాన్ని హత్తుకొనేలా ఉన్నదని వ్యాఖ్యానించారు. ఇలాంటి కోట్లాది మంది ఆత్మీయుల ఆశీస్సులు కేసీఆర్‌ను మళ్లీ గెలిపిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న ఓ యూట్యూబ్ చానల్‌తో సదరు వృద్ధురాలు మాట్లాడారు. పనికి పోయేందుకు చేతకావడంలేదని, సీఎం కేసీఆర్ ఇచ్చే పెన్షన్ పైసలతోనే సర్దుకొని తింటున్నట్టు చెప్పిన ఆమె మాటలు పలువురిని నెటిజన్లను కంటతడి పెట్టిస్తున్నాయి. నెలనెలా రూ.2,016 పెన్షన్ వస్తున్నట్టు ఆమె చెప్పారు. తనకు పిల్లలు లేరని, చూసుకొనేవారు ఎవరూ లేరని, ఇప్పుడైతే రెక్కాడుతున్నది, బుక్కాడుతున్నదని, మునుముందు ఎలా ఉంటుందో తెలియని పేర్కొన్నారు. ఎవరికి ఓటు వేద్దామని అనుకుంటున్నారు? ఎవరు గెలవాలని మీరు కోరుకుంటున్నారు? అనే ప్రశ్నకు కేసీఆరే గెలవాలని, ఆయనే తమకు పెద్దకొడుకులా నెలనెలా డబ్బులు ఇస్తున్నాడని ఒక్కసారిగా భావోద్వేగానికిలోనై కంటతడి పెట్టుకున్నారు.

దేశంలోనే తొలి బయోబ్యాంక్ ఏఐజీలో ప్రారంభం

3 లక్షల నమూనాలను 15 ఏండ్లు నిల్వచేసే సామర్థ్యం

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): దేశంలోనే తొలి బయోబ్యాంక్ హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో ప్రారంభమైంది. ఏఐజీ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ లెరోయ్ హుడ్ మంగళవారం దీన్ని ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ బయోబ్యాంక్ జన్యు పరిశోధనలకు ఎంతో ఉపకరిస్తుందని, దీనిలో 3 లక్షలకు పైగా నమూనాలను ఏకంగా 15 ఏండ్లపాటు నిల్వ ఉంచవచ్చని డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం మానవ కణజాల నమూనాల సంరక్షణ, విశ్లేషణకు ఎంతో ఉపయో గపడే అత్యాధునిక బయోబ్యాంకును ఏఐజీ దవాఖానలో ప్రారంభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా కర్ణాటక వాసి ప్రచారం

- కర్ణాటకలో కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం లేదు
- తెలంగాణలో సంక్షేమ పథకాలు బాగున్నాయంటూ కితాబు

మొగుడంపల్లి మండలంలోని మాడ్గిలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీదర్ జిల్లా రాజాగిరి గ్రామవాసి నర్సింహను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబర్ 14: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బీదర్ జిల్లా రాజగిరి గ్రామనికి చెందిన నర్సింహ విమర్శించారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామంలో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కర్ణాటకలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ వ్యవసాయనికి కరెంట్ సక్రమంగా సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కలిపిస్తామని హామీనిచ్చి సరిగ్గా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయని, కర్ణాటకలో ఇలాంటి పథకాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు నర్సింహను అభినందించారు.

తిరుమలలో చిరుత ప్రత్యక్షం

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీవారి మెట్లమార్గంలో చిరుత సంచరించినట్టు భక్తులు చెబుతున్నారు. పులివెందులకు చెందిన భక్తులు మెట్లమార్గం వైపుగా వెళ్తుండగా.. చిరుత వేగంగా రోడ్డు దాటిందని చెప్పారు. దీంతో టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. కాలినడకన భక్తులను గుంపులు, గుంపులుగా అనుమతిస్తున్నారు. వాటర్‌హౌజ్ దగ్గర భక్తులను నిలిపి గుంపులుగా పంపుతున్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

[illegible]

క్ర. సం.	లోన్/అకౌంట్ నెం.	రుణగ్రహీత పేరు	రుణం తేదీ	రుణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73022279	[illegible]	28-04-21	230000	0021-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
2	74065782	[illegible]	14-03-23	98000	0021-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
3	74049517	[illegible]	13-03-23	366000	0042-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
4	73591443	[illegible]	29-06-22	69971	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
5	73398405	[illegible]	28-01-22	84500	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
6	73343886	[illegible]	13-12-21	101000	0218-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
7	74405713	[illegible]	20-07-23	144400	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-11-2023 3.30 PM
8	74365053	[illegible]	13-07-23	80000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-11-2023 3.30 PM
9	73265550	[illegible]	07-10-21	25000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-11-2023 3.30 PM
10	72409587	[illegible]	05-02-20	2049583	0277-[illegible] - సికింద్రాబాద్	22-11-2023 3.30 PM
11	74236699	[illegible]	29-05-23	335000	0416-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
12	73625372	[illegible]	16-05-22	203000	0416-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
13	74258538	[illegible]	05-08-23	175000	0416-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
14	73688472	[illegible]	02-09-22	60000	0518-కరీంనగర్	22-11-2023 3.30 PM
15	73355582	[illegible]	21-12-21	148700	0642-S R నగర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
16	74013354	[illegible]	22-02-23	106000	0698-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
17	74211630	[illegible]	20-05-23	48500	0698-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
18	73300700	[illegible]	03-11-21	380000	0811-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
19	73673546	[illegible]	16-08-22	34400	0982-[illegible]	22-11-2023 3.30 PM
20	73918273	[illegible]	07-01-23	103000	1014-మహబూబ్‌నగర్-మహబూబ్‌నగర్	23-11-2023 3.30 PM
21	74068827	[illegible]	20-03-23	79000	1014-మహబూబ్‌నగర్-మహబూబ్‌నగర్	23-11-2023 3.30 PM
22	73172737	[illegible]	10-08-21	166000	1021-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
23	73172870	[illegible]	10-08-21	103000	1021-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
24	73890076	[illegible]	27-12-22	100600	1031-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
25	74489793	[illegible]	29-08-23	185000	1041-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
26	74131841	[illegible]	20-04-23	55800	1041-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
27	73858805	[illegible]	08-12-22	62000	1042-ఉప్పల్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
28	74125955	[illegible]	18-04-23	21400	1042-ఉప్పల్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
29	74386093	[illegible]	20-07-23	151000	1228-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
30	74463114	[illegible]	17-08-23	315000	1584-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
31	74462776	[illegible]	17-08-23	247000	1584-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
32	74154386	[illegible]	29-04-23	109000	1584-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
33	73243312	[illegible]	22-09-21	66800	1584-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
34	73350734	[illegible]	17-12-21	640000	1625-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
35	73127774	[illegible]	14-07-21	258000	1628-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
36	74187930	[illegible]	11-06-23	37000	1628-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
37	73231321	[illegible]	15-09-21	368000	1629-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
38	73822744	[illegible]	21-11-22	56000	1629-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
39	73215274	[illegible]	08-09-21	267000	1630-[illegible]	23-11-2023 3.30 PM
40	73671002	[illegible]	23-08-22	60000	1638-[illegible]	22-11-2023 3.30 PM
41	73221009	[illegible]	08-09-21	117169	1962-[illegible]	24-11-2023 3.30 PM
42	74226068	[illegible]	25-05-23	342000	1990-హయత్‌నగర్	24-11-2023 3.30 PM
43	73318984	[illegible]	22-11-21	69000	1990-హయత్‌నగర్	24-11-2023 3.30 PM
44	74241417	[illegible]	31-05-23	475000	2083-[illegible] రోడ్డు నం.36, హైదరాబాద్	24-11-2023 3.30 PM
45	73751735	[illegible]	11-10-22	115000	2085-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
46	73896420	[illegible]	06-09-22	95000	2085-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
47	73320396	[illegible]	22-11-21	200000	2296-భద్రాచలం	22-11-2023 3.30 PM
48	73724073	[illegible]	22-09-22	62000	2296-భద్రాచలం	22-11-2023 3.30 PM
49	73654874	[illegible]	11-08-22	98000	2302-[illegible]	24-11-2023 3.30 PM
50	74434269	[illegible]	05-08-23	336000	2323-[illegible]	23-11-2023 3.30 PM
51	74037550	[illegible]	04-03-23	150000	2323-[illegible]	23-11-2023 3.30 PM
52	73665167	[illegible]	20-08-22	139000	2354-[illegible]	22-11-2023 3.30 PM
53	73565121	[illegible]	10-06-22	43000	2398-[illegible] నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
54	74179830	[illegible]	09-05-23	30000	2479-[illegible] నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
55	73516876	[illegible]	09-05-22	30000	2604-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
56	73627893	[illegible]	25-07-22	70000	3328-[illegible]	22-11-2023 3.30 PM
57	73443085	[illegible]	08-03-22	218000	3611-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
58	73486494	[illegible]	18-04-22	91500	3611-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
59	73447062	[illegible]	11-03-22	434000	3777-హైదర్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
60	73265397	[illegible]	07-10-21	714000	3885-KPHB [illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
61	74353038	[illegible]	10-07-23	199000	3885-KPHB [illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
62	74333177	[illegible]	03-07-23	248000	4111-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
63	74364831	[illegible]	13-07-23	2200000	4125-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
64	73207397	[illegible]	01-09-21	122000	4154-[illegible] రోడ్ LB నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
65	73611656	[illegible]	13-07-22	90000	4154-[illegible] రోడ్ LB నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
66	73125029	[illegible]	13-07-21	72000	4154-[illegible] రోడ్ LB నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
67	73496147	[illegible]	25-04-22	15000	4154-[illegible] రోడ్ LB నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
68	74295087	[illegible]	17-06-23	67000	4216-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
69	73938600	[illegible]	18-01-23	58000	4216-[illegible]-హైదరాబాద్	24-11-2023 3.30 PM
70	73333125	[illegible]	02-12-21	138700	4260-[illegible]	24-11-2023 3.30 PM
71	74012513	[illegible]	21-02-23	121000	4262-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
72	73747875	[illegible]	10-10-22	44000	4262-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
73	73497793	[illegible]	26-04-22	43000	4262-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
74	73238943	[illegible]	20-09-21	41000	4262-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
75	73514391	[illegible]	07-05-22	110000	4277-[illegible] రోడ్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
76	74069715	[illegible]	20-03-23	95000	4277-[illegible] రోడ్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
77	74315309	[illegible]	26-06-23	239300	4298-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
78	73818290	[illegible]	18-11-22	60000	4299-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
79	74272882	[illegible]	09-06-23	184000	4380-[illegible]	23-11-2023 3.30 PM
80	74287335	[illegible]	08-06-23	123000	4380-[illegible]	23-11-2023 3.30 PM
81	74139765	[illegible]	24-04-23	30500	4880-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
82	74445977	[illegible]	09-08-23	470000	4921-[illegible] రోడ్ సంగారెడ్డి	23-11-2023 3.30 PM
83	73879940	[illegible]	19-12-22	89000	5457-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
84	74288055	[illegible]	15-06-23	110000	5833-[illegible] - హైదరాబాద్	22-11-2023 3.30 PM
85	74285075	[illegible]	14-06-23	109000	5831-[illegible] - హైదరాబాద్	22-11-2023 3.30 PM
86	74369279	[illegible]	14-07-23	50500	6145-[illegible]	24-11-2023 3.30 PM
87	74003474	[illegible]	17-02-23	18000	7021-[illegible]-హైదరాబాద్	22-11-2023 3.30 PM
88	73642570	[illegible]	04-08-22	118000	9087-S R నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
89	74058195	[illegible]	15-03-23	20000	9187-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM
90	73627530	[illegible]	25-07-22	156000	9425-[illegible]-హైదరాబాద్	23-11-2023 3.30 PM

[illegible]

ప్రదేశం: హైదరాబాద్.
తేది: 15-11-2023
అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్